క్లుప్తంగా

లైటింగ్ బోర్డు పరిశీలన

మక్తల్: బస్టాండ్ ఆవరణల్లో ఏర్పాటు చేయనున్న లైటింగ్ బోర్డును మున్సిపల్ చైర్‌పర్సన్ పావని శుక్రవారం పరిశీలించారు. రూ.10 లక్షలతో లైటింగ్ పోడియం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా సీసీ రోడ్డు పనులను పరిశీలించి మాట్లాడారు. ఏఈ శివనాగు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణపేట టౌన్ : అప్పిరెడ్డిపల్లిలో గొవినోళ్ల రాంరెడ్డి రాజయోగి అచలగురు ఆశ్రమంలో శుక్రవారం పాదుక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆశ్రమ అధ్యక్షుడు గొవినోళ్ల మాధవరెడ్డి చార్యులు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. పాండురంగశెట్టి, ముకుందప్ప, ఫకీరప్ప, గంగప్ప, శివరాంరెడ్డి, జయమ్మ, గురుభక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

ధన్వాడ: మండల కేంద్రంలో శనివారం నుంచి టెన్నిస్ బాల్ ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ధన్వాడ క్రికెట్ క్లబ్ సభ్యులు ప్రకాష్ తెలిపారు. ఇందులో మొదటి బహుమతి రూ.51,111, రెండవ బహుమతి రూ.25,555 అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రికెట్ టీంలు పాల్గొనవచ్చన్నారు.

బడిబయటి పిల్లల గుర్తింపునకు సర్వే

ధన్వాడ: మండలంలోని హన్మన్‌పల్లి గ్రామంలో ఓఎస్సీ సర్వేను శుక్రవారం నుంచి ప్రారంభించినట్లు సీఆర్పీ వెంకట్రాములు తెలిపారు. గ్రామాలలో పాఠశాలకు రాకుండా ఉంటున్న బడిబయట పిల్ల వివరాలను సేకరించే సర్వే 18 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు పంపిస్తామని అన్నారు.

బస్సును ప్రారంభించాలని వినతి



నర్వ: మహబూబ్‌నగర్ డిపో నుంచి నర్వకు సాయంత్రం వేళలో బస్సును పునఃప్రారంభించాలని డిపో ఆర్ఎంకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. స్పందించిన ఆర్ఎం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు అయ్యప్ప, శంకర్ తదితరులున్నారు.

ఏర్పాట్ల పరిశీలన

కృష్ణా: మండలంలోని చేగుంట గ్రామంలో శనివారం నిర్వహించే ధార్మిక సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం రాయచూర్ కిల్లే బృహన్ మఠపీఠాధిపతి శ్రీ శాంతమల్ల శివాచార్య మహాస్వామి పరిశీలించారు. కాశీ జగత్ గురువులు మొదటిసారిగా తెలంగాణ వస్తుండడంతో కర్ణాటక, తెలంగాణ ప్రాంత భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జంగమ వటువులకు ఉపనయనం ఉంటుందన్నారు. నాగరాజ్‌గౌడ్, మంజుస్వామి పాల్గొన్నారు.

పౌర్ణమి పూజలు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో పౌర్ణమి సందర్భంగా బాపునగర్ కాలనీలో చౌడేశ్వరీ మాత ఆలయంలో తొగటవీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి విజయ్ కాలనీలో బాబాకు క్షీరాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణపేట రూరల్ : పట్టణంలోని సింగార్ బేస్ శివలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమిని పురస్కరించుకుని సాయంత్రం స్వామివారికి పంచామృతాభిషేకం, బిల్వార్చన, అలంకరణ, పుష్పాభిషేకం, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించి ప్రసాదవితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గందె రవికాంత్, మల్లికార్జున్, రవికుమార్, రఘుబాబు పాల్గొన్నారు.

సహస్ర చండీ యాగం

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రీశ్రీఅంబత్రయ క్షేత్రంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా లోకకల్యాణార్థం శ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీ ఆధ్వర్యంలో సహస్ర చండీ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది దంపతులు పాల్గొని వేద మంత్రాలచే యాగాన్ని నిర్వహించారు. అనంతరం భవానీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు భార్గవ ప్రసాద్, ఉపేంద్ర సేనాథ్, గంగాధర్, సూర్యనారాయణ గౌడ్, నర్సింహులు, వెంకటేశ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ధ్యేయం

- దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాల అమలు
- ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



మక్తల్‌లో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి

మక్తల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మొత్తం 70 మంది చెక్కులు అందుకున్నారు. కేసీఆర్ గ్రామాలలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు ఇవ్వాలని ఆదేశించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సీఎం అండగా నిలుస్తున్నారని, రైతులకు రైతుబంధు, భీమా తదితర పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. స్థలం ఉన్న వారికి ప్రభుత్వ రూ.3లక్షల రూపాయాలు ఇవ్వడం ఇళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. తద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ గ్రామాల్లో కలిసి ఉండి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురికాకుండా ఉండాలనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లను ప్రవేశ పెట్టారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు తీసుకువస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానన్నారు. బంగారు తెలంగాణను సాకారం చేసుకోవడమే సీఎం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ, తహసీల్దార్ తిరుపతయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ శ్వేతరెడ్డి, రాములు, మొగులప్ప, అన్వర్, నర్సిములు, శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు



ఆపరేషన్ స్మైల్ బృందంతో పట్టుబడిన బాల కార్మికులు

కోస్గి: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా శుక్రవారం కోస్గిలో తనిఖీలు నిర్వహించి 6 మంది బాలకార్మికులను పట్టుకున్నారు. పలు కిరాణ దుకాణాలు, హోటళ్లు, వెల్డింగ్ షాపులతోపాటు పలు వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేయగా 6 మంది బాలకార్మికులు పట్టుబడినట్లు బృందం సభ్యులు తెలిపారు. పట్టుబడిన బాలకార్మికులను జిల్లా కేంద్రంలోని సీడబ్ల్యూసీ కార్యాలయంలో అప్పగించినట్లు వారు తెలిపారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేయడంతోపాటు నిబంధనల మేరకు జరిమానాలు విధించామన్నారు. ఇందులో ఆపరేషన్ స్మైల్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

‘భూమిని సర్వేచేయించి హద్దులు చూపండి’

మక్తల్: పంచదేవ్‌పాడు గ్రామంలో ఉన్న తమ స్వంత భూమి (సర్వే నంబర్లు 141, 142, 143 , 24)లో సర్వేచేయించి హద్దులు చూపాలని, అందులో దాదాపు 7 ఎకరాల భూమి ఉందని శ్రీపతిస్వామి విలేకరులతో అన్నారు. విలేకరులతో శుక్రవారం తనపై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి నిజంలేదని తన భూమిని సర్వే చేయాలని హైకోర్టు వెల్లడించిందన్నారు. కాగా ఆదేశాలను ధిక్కరిస్తున్నారని అన్నారు. గ్రామంలో రైతులను ఇబ్బందులు పెట్టలేదని అన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తన పేరు మీద ఉన్న భూమిని మాత్రమే సర్వే చేయాలని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

గోవులకు రక్షణ కల్పించాలని వినతి

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో రోడ్ల వెంబడి తిరుగుతున్న గోవులు అధికారులు, యాజమానుల కారణంగా మృతిచెందుతున్నాయని, వారంలో నాలుగు గోవులు మృతి చెందాయని బీకెఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, కేంద్ర నాయ్య సలహాదారులు రఘువీర్ యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆడిషనల్ కలెక్టర్ మయంక్‌మిట్టల్‌కు వినతి పత్రం అందజేశారు. గోవులకు రక్షణ కల్పించేందుకు యాజమానులకు లేదా గోశాలలకు అప్పగించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో బందర్ దొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతి పత్రం అందించారు. బజరంగ్ దళ్ పట్టణ నాయకులు శ్రావన్‌కుమార్, వెంకటేష్, రవి, రితీష్, మనీ, నగేష్, నరేష్, వినయ్, ఆకాష్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు స్వప్న పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న కాంతారావ్

కోస్గి: రానున్న ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మె స్థితిలో లేరని బీజేపీ కోడంగల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీరాములు, పాలక్ అయ్యప్పరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల పార్టీ బూత్ స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. శనివారం జరిగే 119 నియోజకవర్గాల బూత్ స్థాయి కమిటీ సమ్మేళనాన్ని ఉద్దేశించి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆన్‌లైన్‌లో వీడియో ద్వారా మాట్లాడతార న్నారు. మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు మదన్, నియోజకవర్గ కన్వీనర్ నర్సిములు, కో కన్వీనర్ కోటకొండ రాము, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఊట్కూరు: బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని తాలుకా కన్వీనర్ కర్ని స్వామి కోరారు. శుక్రవారం మండలంలోని ఎడివెల్లి గ్రామంలో బూత్‌కమిటీల సమావేశాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు మల్‌రెడ్డి, మల్లేశ్, అశోక్, నాగప్ప, అంజి, రాములు పాల్గొన్నారు.

దామరగిద్ద: బీజేపీని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరి పై ఉందని పార్టీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి మాధవరపు కాంతరావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, గోల్‌కొండ ఇన్‌చార్జ్ రతంగ్‌పాండ్‌రెడ్డిల సమక్షంలో నిర్వహించిన శక్తి కేంద్రం సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సింహులు, జంగయ్య యాదవ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

మాగనూర్: మండల కేంద్రంలోని ఇళ్లు, షాపులలో విద్యుత్ డీఈ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు వినియోగదారులు మీటర్‌లు అమర్చుకోకుండా, మరికొందరు అక్రమ కనెక్షన్‌లు ఏర్పాటు చేసుకొని విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అన్నారు. దీంతో శుక్రవారం 8 బృందాలతో ఏక కాలంలో దాడులు నిర్వహించి గ్రామంలో 10 కేసులు నమోదు చేశామన్నారు. మొదటి సారి జరిమానాలు, రెండోసారి దొరికితే జైలు, జరిమానా తప్పదన్నారు. కార్యక్రమంలో ఏడీ నర్సింహరావు, ఏఈ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ



కోస్గి: నియోజకవర్గంలోని మండలాల పరిధిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా మండలాల నాయకులతో కలిసి చెక్కులను అందజేశారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, ఇద్రీస్, భాను నాయక్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరి



వాహనదారులతో సీఐ రవిబాబు

నారాయణపేట రూరల్ : ప్రతీ వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని సీఐ రవిబాబు అన్నారు. శుక్ర వారం ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పట్టణంలోని వివిధ చౌరస్తాల్లో తనిఖీలు చేపట్టి వాహనాలకు నంబర్ ప్లేట్ వేయించారు. నంబర్ ప్లేట్ లేకపోతే సదరు వాహనాలను క్రైమ్ చేయడానికి వాడుతున్నారని గుర్తించాల్సి వస్తుందన్నారు. జర్నలిస్టులు కానివారు ప్రెస్ స్టిక్కర్లు పెట్టుకోరాదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఇతర వాహనాలకు ఆటంకం కల్గిస్తే ఫైన్ కట్టాల్సి వస్తుందన్నారు.

స్కీమ్‌లకు బడ్జెట్ పెంచాలి



దామరగిద్దలో వినతి పత్రాన్నిస్తున్న కార్యకర్తలు

నారాయణపేట టౌన్ : స్కీములలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కనీసం వేతనం అమలు చేయాలని, బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేస్తున్న స్కీమ్‌లకు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్‌రాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, ఆహారంతో పాటు అనేక ఇతర సేవలను అందిస్తున్న ఐసీడీఎస్, ఎండీఎం, ఈజీఎస్, సెర్ప్ తదితర స్కీములకు బడ్జెట్ పెంచాలని, స్కీములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పరాదన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్‌కు అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రసాద్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘ జిల్లా నాయకులు రవి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, వివోఏల జిల్లా అధ్యక్షులు భీమేష్ పాల్గొన్నారు.

మక్తల్: మక్తల్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని టీచర్లతో కలిసి తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందజేశారు. కనీసం రూ. 26 వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఉపాధి, ఆరోగ్యం, విద్య, ఆర్థిక స్వావలంబన కొరకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. జిల్లా నాయకులు మంజుల, విజయలక్ష్మి, బసిలింగ, రాంరెడ్డి, బాగ్యలక్ష్మి, చంద్రకళ, బసలింగమ్మ, బాలు, శంకర్, వెంకటమ్మ, నర్సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలో జరిగిన కార్యాక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ అమీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు సీపీఎం నాయకులు భరత్‌కుమార్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మరికల్‌లో వినతిపత్రం అందిస్తున్న కార్యకర్తలు



మాగనూర్‌లో..

మరికల్: మండలంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ రామ్ కోటికి వినతి పత్రాన్నిచ్చారు. జిల్లా నాయకులు కాశప్ప తోపాటు నాయకులు తదితరులు నర్మద, నీలిమ, జయమ్మలు పాల్గొన్నారు.

దామరగిద్ద: వివిధ పథకాల పేరుతో విధులు నిర్వహిస్తున్న స్కీమ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్‌ల ను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

మక్తల్: తెలంగాణ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదల్లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు ఉపాధ్యక్షుడు గోపాలం శుక్రవారం విలేకర్లకు తెలిపారు. నారాయణపేట జిల్లా నుంచి 12 మంది పురుషులు రాష్ట్రస్థాయి పోటీల్లో 17 బంగారు పతకాలు, ఏడు వెండి పతకాలు, ఆరు కాంస్య పతకాలు సాధించారని అన్నారు. విజేతలు ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు కలకత్తాలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అధ్యక్షుడు సత్యఅంజనేయులు, రూప, రమేష్, రాఘవేందర్, మహేష్, గోవర్ధన్, తాన్‌సింగ్, ఆర్మి అంజనేయులు, రమేష్‌కుమార్, సాయిలు, నర్సింహ, ఆలీసేర్, గోవర్ధన్, అంబదాస్, మధు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయ ముట్టడి



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాలో కాంగ్రెస్ నాయకులు

కోస్గి: రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కోస్గి మున్సిపాలిటీ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, కోట్లాది రూపాయలు కాగితాల్లో మాత్రమే ఖర్చు చేస్తున్నారని, అభివృద్ధి మాత్రం కానరావడం లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మున్సిపల్ పరిధిలో పాత ఇళ్ల పేరు మార్పిడికి రాష్ట్ర అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో అధికారులు అమలు చేయకుండా డబ్బులు ఇచ్చిన వారి పనులు మాత్రమే చేస్తున్నారన్నారు. గతంలో పంచాయతీగా ఉన్న సమయంలో తరాలుగా ఉంటున్న ఇళ్లకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పేరు మార్పిడి చేయాలని జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసిన స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రం కమిషనర్ పూర్ణచందర్ రావుకు అందజేశారు. ఇందులో పార్టీ టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, ఇద్రీస్, భాను నాయక్, యూత్ అధ్యక్షుడు టెంట్ నర్సింహ, జిల్లా మహిళ అధ్యక్షురాలు ప్రసన్నరెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, సలీం, విద్యాసాగర్, దేవేందర్, మల్లేశం, తోపాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి



సీఐశ్రీకాంత్‌రెడ్డితో యువక మండలి సభ్యులు

మరికల్: యువత సమాజ సేవలో ముందుండాలని సీఐ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యువక మండలి సభ్యులు సీఐని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మరికల్ యువక మండలి చేసిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను మునుముందు మరిన్ని చేపట్టాలని కోరారు. యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, సుధాకర్‌గౌడ్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ధన్వాడ: ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ ప్రధాన లక్ష్యమని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి ఘనత పీఆర్‌టీయూకే దక్కిందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవికుమార్, వేణుగోపాల్, రమేష్, వరలక్ష్మి, శ్రీనివాస్‌సాగర్, సంతోష్, మహేష్, నర్సింగ్ రావు, విష్ణువర్ధన్, మధుసూదన్‌లు పాల్గొన్నారు.

మరికల్: రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన గుర్రం చెన్నకేశవరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మరికల్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేసిన ఘనత ఒక్క పీఆర్‌టీయూకే దక్కిందన్నారు. పీఆర్‌టీయూ సంఘంలో సభ్యత్వం ఉన్న వారందరు ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్, మనోరంజిని, సదన్‌రావు, దత్తాత్రీ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక మాలధారణ



సహపంక్తి భోజనం చేస్తున్న శివస్వాములు

దామరగిద్ద: మండలంలోని వివిధ గ్రామాల భక్తులు శుక్రవారం పౌర్ణమి సందర్భంగా క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు, గురుస్వాముల సమక్షంలో సామూహికంగా శివ మాలధారణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఆలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. అర్చకులు శివకుమార్ పాల్గొన్నారు.

మాగనూర్: ప్రతిఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని మాగనూర్ స్వాములు అన్నారు. గ్రామానికి చెందిన 50 మందికి పైగా భక్తులు శివమాల ధారణ చేసిన సందర్భంగా శుక్రవారం మాట్లాడారు. గ్రామంలోని ఆలయం దగ్గర నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు ప్రతిరోజు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ధన్వాడ: మండలంలోని గోటూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనంను శుక్రవారం సర్పంచ్ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. గురువారం 170 మంది విద్యార్థులకు గాను కేవలం 30 మంది భోజనం చేయగా మిగతా వారు ఇళ్లకు వెళ్లారని పేర్కొన్నారు. భోజనంలో నాణ్యత లేకపోవడం వల్లే విద్యార్థులు తినడం లేదన్నారు. ఇకనైనా నాణ్యత పాటించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

దామరగిద్ద : చదువుతో పాటు ఆటల పట్ల ఆసక్తి కల్గి ఉండాలని జెడ్పీటీసీ లావణ్య, ఎంపీపీ నర్సప్ప, సర్పంచ్ ఆశమ్మ, ఎంఈఓ వెంకటయ్యలు అన్నారు. మండలంలోని దామరగిద్ద, క్యాతన్‌పల్లి, జెడ్పీఉన్నత పాఠశాలల్లో వాలీబాల్, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. శనివారం కాన్‌కుర్తి పాఠశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. 13 వరకు జరిగే పోటీలలో పాల్గొనాలని కోరారు. జీహెచ్ఎం బాలాజీ, హెచ్ఎం జ్యోతి, పీఈటీలు వెంకటప్ప కతలప్ప, తదితరులు పాల్గొన్నారు.